క్లుప్తంగా

క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి



తెనాలిఅర్బన్:క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేస్తున్నామని టీబీ యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కొత్తపల్లి రక్షిత్ తెలిపారు. టీబీ ముక్తాభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గంగానమ్మపేటలోని చుండూరు వారి సత్రంలో గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2030 నాటికి క్షయ వ్యాధిని అంతం చేసేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని చెప్పారు. తెనాలి పరిధిలో ఐదు నెలల నుంచి క్షయ వ్యాధిపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 14 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికీ ఛాతి ఎక్సరే తీస్తున్నట్లు వివరించారు. అనంతరం చెస్ట్ ఎక్సరేలను తీశారు. కార్యక్రమంలో కిషోర్ గురూజీ, చుండూరు లోకనాథం, టీబీ జిల్లా ప్రోగ్రామ్ కో–ఆర్డినేటర్ సౌజన్య, సూపర్‌వైజర్ పల్లెకొండ రవికుమార్, లక్ష్మీ, దిలీప్, భార్గవి, తదితరులు పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో ఆర్టీసీ ఉద్యోగుల నిరసన




తెనాలిఅర్బన్:ఎలక్ట్రికల్ బస్సుల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఆర్టీసీ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం ఉదయం తెనాలి డిపోలోని ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి కొద్దిసేపు నిరసన తెలియజేశారు. నల్లబ్యాడ్జిలతోనే విధులకు హాజరయ్యారు. కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

39 మందిపై బైండోవర్

కొల్లిపర:ఎన్నికల సందర్భంగా ఎటువంటి గొడలు, అల్లర్లు జరగకుండా ముందుజాగ్రత్త కొరకు వివిధ కేసులలో రౌడీషీటర్లుగా నమోదైన సుమారు 39 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు తెనాలి రూరల్ సీఐ రసూల్ నాయక్ తెలిపారు. గురువారం బైండోవర్ చేసిన వారిని తహసీల్దార్ సిద్ధార్థ ముందుకు హాజరు పరిచి వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు.

ప్రభుత్వం కార్మికుల సమస్య పరిష్కరించాలి



తాడేపల్లి రూరల్: చంద్రబాబు ప్రభుత్వం ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యను పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు వేముల దుర్గారావు విజ్ఞప్తి చేశారు. గురువారం తాడేపల్లి పట్టణ పరిధి బ్రహ్మానందపురంలో ఏసీసీ కార్మికులు నిర్వహిస్తున్న దీక్షా శిబిరాన్ని కార్మికుల నాయకుడు స్టీవెన్, సాంబశివరావు, రమాదేవి, ఆది నారాయణలతో కలసి ప్రారంభించి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ.. సిమెంట్ ఫ్యాక్టరీ అక్రమ లాకౌట్ చేసి యాజమాన్యం కార్మికులను రోడ్డున పడవేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు 688 రోజులుగా తమకు రావాల్సిన బకాయిల కోసం దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. తక్షణం యాజమాన్యంతో చర్చలు జరిపి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. దీక్షల్లో ఇమాంబి, శారమ్మ, రిబ్కా, నవనీతమ్మ, కాసమ్మ కూర్చున్నారు. గురవయ్య, సుభాని, సుబ్బారావు, నరసింహారావు, శ్రీనివాసరావు, యహోషువ, ఖాసిం తదితరులున్నారు.

ప్రజాస్వామ్యాన్ని సర్వనాశనం చేశారు

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్



ఆర్‌ఆర్ నగర్‌లో కౌన్సిలర్ అభ్యర్థులతో శివకుమార్, చైర్‌పర్సన్ అభ్యర్థి మద్దాళి శేషాచలం, పార్టీ నాయకులు

తెనాలి:కూటమి ప్రభుత్వం అధికారిక వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకుని పొలిటికల్ టెర్రరిజానికి పాల్పడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని సర్వనాశం చేస్తోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తెనాలి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులను ఎన్నికల్లో పోటీచేయకుండా నామినేషను పత్రాలను చించేయటం, దాడులు చేయటం వంటి హింసాత్మక ఘటనలతో రాష్ట్రం అట్టుడికిపోతోందన్నారు. దేశచరిత్రలో ఎన్నడూ లేని విధంగా సుప్రీంకోర్టు జోక్యం చేసుకుని ఎన్నికల ప్రక్రియను తాత్కాలికంగా ఆపమని, 25వ తేదీవరకు అభ్యర్థులను ప్రకటించొద్దని ఎన్నికల కమిషన్‌ను ఆదేశించటం కూటమి ప్రభుత్వానికి చెంపపెట్టుగా చెప్పారు. హామీలు, సంక్షేమం అమలు, శాంతిభద్రతల నిర్వహణలో ఘోరంగా విఫలమైన కూటమి ప్రభుత్వాన్ని స్థానిక ఎన్నికల్లో ఓడించి, అదే తరహాలో ప్రజలు బుద్ధిచెప్పాలని విజ్ఞప్తిచేశారు.

వార్డుల్లో విస్తృతంగా పర్యటన....

మున్సిపల్ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని రెండోరోజైన బుధవారం సాయంత్రం ఆర్‌ఆర్ నగర్‌లో మాజీ ఎమ్మెల్యే శివకుమార్ ప్రారంభించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి మద్దాళి శేషాచలంతో కలిసి 30,31,32 వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు విజయం చేకూర్చాలని ఓటర్లను అభ్యర్థించారు. వీరితో వార్డు కౌన్సిలర్ అభ్యర్థులు షేక్ నాజిని (30వ వార్డు), కుక్కల ముక్తేశ్వరరావు (వాసు 31వ వార్డు), అమర్తాల రాణి (32వ వార్డు), ఆర్‌ఆర్ నగర్, సీబీఎన్ కాలనీల్లో జరిగిన ప్రచారంలో పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పెద్దసంఖ్యలో ప్రచారంలో శివకుమార్ వెంట నడిచారు. పార్టీ జెండాలు, తీన్‌మార్ డప్పులు, బాణాసంచా మోతల నడుమ వేడుకగా సాగిన ప్రచారంలో ప్రతి వీధిలోనూ ఘనస్వాగతం లభించింది. స్థానికులు పూలవర్షం కురిపించారు.

హక్కులను కాలరాస్తున్న కూటమి ప్రభుత్వం....

అనంతరం శివకుమార్ మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీచేసే హక్కును కాలరాస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ఏమని పిలవాలని ప్రశ్నించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఈవీఎంలతో గెలిస్తే, ప్రస్తుత ఎన్నికల్లో విధ్వంసకాండతో గెలవాలని చూస్తున్నారని విమర్శించారు. మరోవైపు రెండున్నరేళ్లుగా ఒక కొత్త పింఛనూ ఇవ్వకపోవటంతో అర్హులైన వృద్ధులు, వితంతువులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఇంకోవైపు నిత్యావసర సరుకుల ధరలు భారీగా పెరి, నెల నెలా మూడురెట్లు అధికంగా ఖర్చు పెట్టాల్సి వస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారని చెప్పారు. అసహనంతో ఉన్న ప్రజలు స్థానిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించి కూటమి ప్రభుత్వానికి బుద్ధిచెప్పాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు డాక్టర్ రియాజ్‌ఖాన్, షేక్ గోల్డ్ రహిమా, శానంపూడి రఘురామిరెడ్డి, బూరెల దుర్గాప్రసాద్, కాకి దేవసహాయం, పెదలంక వెంకటేశ్వరరావు, మేకల సురేష్, కృష్ణారెడ్డి, సుభాని, ఆరెంపీ సుబ్రహ్మణ్యం, కాళిదాసు వెంకటేశ్వరరావు, మాజీ కౌన్సిలరు లక్ష్మీలావణ్య, మాజీ కో–ఆప్షన్ సభ్యురాలు నిర్మలాదేవి, కొంగర రాగమంజరి, అమర్తాల సీమోను, షేక్ యూసుఫ్, షేక్ బూబా, పిల్లి అజిత్, షేక్ ఖాశిం, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



ఓటర్లను అభ్యర్థిస్తున్న నజీనా, శేషాచలం, శివకుమార్




ఓటర్లకు నమస్కరిస్తున్న కుక్కలవాసు, శేషాచలం, శివకుమార్

ఒకటో వార్డులో ముమ్మర ప్రచారం



తెనాలి:ఒకటో వార్డులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అన్నాబత్తుని శ్రీధర్ ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. బుధవారం సాయంత్రం పట్టణ అయితానగర్‌లోని వైవీఆర్ కాలనీ, తేలప్రోలు రోడ్డు, ఎన్ఎస్ఎస్ మున్సిపల్ హైస్కూలు రోడ్డు, రజకపేట, ఎస్సీ కాలనీలో విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి మద్దతునిచ్చి గెలిపించాల్సిందిగా అభ్యర్థించారు. స్థానికులు ఆయన్ను ఘనంగా స్వాగతించారు. కార్యక్రమంలో గెడ్డటి బాలయ్య, సురేంద్ర, భానుప్రసాద్, అన్నాబత్తుని సుందర రామయ్య, నాగుమోతు శ్రీను, నరసింహ, వెంకటేష్, కారుమంచి రత్నం, ఏల్చూరి ప్రసాద్, సుబ్బారావు, బాపనయ్య, నల్లూరి హర్ష (నాని) పాల్గొన్నారు.

మున్నంగి మాజీ ఉపసర్పంచ్ శివనాగిరెడ్డి మృతి



మున్నంగి(కొల్లిపర):గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు , మాజీ ఉపసర్పంచ్ ఆళ్ళ శివనాగిడ్డి (55) గురువారం రాత్రి గుండె పోటుతో మృతి చెందినట్లు కుటుంబసభ్యులు, పార్టీ మండల అధ్యక్షులు కళ్ళం వెంకటప్పారెడ్డి తెలిపారు. వెంటప్పారెడ్డి మాట్లాడుతూ శివనాగిరెడ్డి ఎంపీటీసీల నామినేషన్ల ప్రక్రియలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎంతో చురుగ్గా పాల్గొన్నారన్నారు. దగ్గర ఉండి పార్టీ వారిచేత నామినేషన్లు వేయించారని చెప్పారు. సాయంత్రం 6గంటల సమయంలో కొంచెం గ్యాస్ గా ఉంది అని చెప్పి ఇంటికి వెళ్లి కొద్ది చేపటికి గుండె పోటుతో మృతి చెందినట్లు తెపారు. మున్నంగి గ్రామంలో వైఎస్సార్ సీపీ అన్ని కార్యక్రమాల్లో చురుగా పాల్గొనే వ్యక్తి ఒక్క సారిగా కుప్ప కూలిపోవటం ఎంతో బాధకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. శివనాగిరెడ్డి మృతి తో గ్రామంలో ఒక్క సారిగా విషాదఛాయలు అలుముకున్నాయి. శివనాగిరెడ్డికి భార్య, ఒక కుమార్తె ఉంది. కుమార్తె ఉద్యోగం రీత్యా అమెరికాలో ఉన్నట్లు సమాచారం.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

RACPC, తెనాలి, పి.బి.నెం.17, కొత్తపేట, తెనాలి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522201.

అనుబంధం-IV A [See proviso to Rule 8(6)]

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లో ని రూల్ 8(6)తో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) ఈ దిగువ తెలిపిన స్థిరాస్తులు తనఖా/చార్జ్, సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి ఉంచబడినవి. సదరు ఆస్తులు అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్ వారిచే నిర్మాణాత్మకంగా స్వాధీనత చేసుకోబడి దిగువ నిర్దేశించబడిన నియమ నిబంధనలకు లోబడి "ఎక్కడ ఎలా ఉన్నది అలానే", "ఏది ఎలా ఉంటే అలానే", "అక్కడ ఏమి ఉన్నదో అది" ప్రాతిపదికన దిగువ తెలిపిన వివరముల ప్రకారం ఇ-వేలం వెబ్ పోర్టల్ https://www.baanknet.com ద్వారా విక్రయించబడతాయి.

ఋణగ్రహీతలు : 1) శ్రీమతి భవనం పద్మ, భర్త: శివా రెడ్డి, డి నెం.7-1-9, రజక చెరువు దగ్గర, పాలాద్రి కాలువ, తెనాలి, గుంటూరు జిల్లా-522201, ఆంధ్రప్రదేశ్. 2) శ్రీ భవనం శివా రెడ్డి, తండ్రి: నరసా రెడ్డి, డి నెం.7-1-9, రజక చెరువు దగ్గర, పాలాద్రి కాలువ, తెనాలి, గుంటూరు జిల్లా-522201, ఆంధ్రప్రదేశ్.

బకాయి మొత్తం : NPA: MC-TL LAP A/c No. 37355600240 తేది.02.07.2026 నాటికి రూ.51,69,258/- (అక్షరాల యాభై ఒక్క లక్షల అరవై తొమ్మిది వేల రెండు వందల యాభై ఎనిమిది రూపాయలు మాత్రమే) అంతేకాకుండా, ఎప్పటికప్పుడు వర్తించే అదనపు వడ్డీ, ఖర్చులు మరియు ఇతర చార్జీలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించాల్సి ఉంటుంది.

స్థిరాస్తి వివరములు

శ్రీ భవనం శివా రెడ్డి పురఫ్ వెంకట శివ ప్రసాద్ రెడ్డి గారి పేరున ఉన్న ఆస్తి రిజిష్టర్డ్ డాక్యుమెంట్ నెం. 2787/2008, తేది.02-06-2008 ప్రకారం:

"సి" షెడ్యూల్: గుంటూరు జిల్లా, తెనాలి రెవెన్యూ డివిజన్, తెనాలి మున్సిపాలిటీ, వార్డు నెం.9, బ్లాక్ నెం.1, టి.ఎస్. నెం.24/2 నందు విస్తీర్ణం 175 చ॥గ॥లు లేదా 146.32 చ॥మీ॥లులోని స్థలంతో పాటు R.C.C. రూఫ్ రెసిడెన్షియల్ గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు, రెండవ అంతస్తు మరియు మూడు అంతస్తుల భవనం డి నెం. 7-1-9 (భాగం) తో కలదు. **హద్దులు: తూర్పు:** భవనం నరసా రెడ్డి గారి ఆస్తి – 25.00 అ॥లు, **దక్షిణం:** భవనం శ్రీనివాస రెడ్డి గారి ఆస్తి – 63.00 అ॥లు, **పడమర:** మున్సిపల్ బజార్ – 25.00 అ॥లు, **ఉత్తరం:** వాసి జ్ఞాన రత్నమ్మ గారి ఆస్తి – 63.00 అ॥లు.

పైన పేర్కొన్న హద్దుల యందు విస్తీర్ణం 175 చ॥గ॥లు లేదా 146.32 చ॥మీ॥లులోని స్థలంతో పాటు R.C.C. రూఫ్ రెసిడెన్షియల్ గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు, రెండవ అంతస్తు మరియు మూడు అంతస్తుల భవనం మరియు అన్ని రకాల ఈజిమెంటరీ హక్కులతో కలదు.

రిజర్వు ధర : రూ. 1,20,36,384/- ధరావత్తు : రూ. 12,03,638/-

బిడ్ పెంపుదల మొత్తం : రూ. 50,000/-

ఇ-వేలం తేది సమయం: 30.11.2026 ఉ॥ 11.00 గం॥ నుండి సా॥ 4.00 గం॥ల వరకు (5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో)

ఆస్తి తనిఖీ తేది : 27.11.2026 వరకు ఉ॥ 10.00 గం॥ నుండి సా॥ 4.00 గం॥ల వరకు ముందస్తు అపాయింట్‌మెంట్‌తో

EMD మరియు KYC పత్రాలు మరియు రుజువులను సమర్పించాల్సిన తేది & సమయం: తేది : 30.11.2026 న లేదా అంతకు ముందు మధ్యాహ్నం 03.00 గం॥ల లోపు

అమ్మకం బ్యాంకు వారి నియమ నిబంధనలకు లోబడి జరుపబడును. తమ బిడ్లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలములో పాల్గొనుటకు ముందుగా M/s PSB Alliance, https://www.baanknet.com వారి వెబ్ పోర్టల్ www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices మరియు హెల్ప్ లైన్ నెం. 8291220220, హెల్ప్ లైన్ ఇ-మెయిల్ ఐడి: support.baank.net@psballiance.com మరియు ఇ-వేలము నియమ, నిబంధనలు పూర్తి వివరములు పరిశీలించవలసినదిగా బిడ్డర్లను కోరడమైనది.

ఆసక్తి గల బిడ్డర్లు ఆస్తికి సంబంధించిన వివరాలకు అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RACPC బ్రాంచ్, తెనాలి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522201, చీఫ్ మేనేజర్ శ్రీ డివిడి ప్రసాద రావు, ఫోన్ నెం. 89787 05577, అథరైజ్డ్ ఏజెన్సీ శ్రీ పి. గోపి, ఫోన్ నెం.94922 84184 వారిని సోమవారం నుండి శనివారం వరకు పనిదినములలో సంప్రదించవచ్చును.

తేది : 19.10.2026, ప్రదేశం : తెనాలి   సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కోలాహలంగా వైఎస్సార్ సీపీ అభ్యర్థుల నామినేషన్లు



కొల్లిపర 3 ఎంపీటీసీకి నామినేషన్ దాఖలు చేస్తున్న వైఎస్సార్ సీపీ ఎంపీపీ అభ్యర్థిని పల్లె కోటేశ్వరమ్మ



మున్నంగి 2లో ఎంపీటీసీగా నామినేషన్ దాఖలు చేస్తున్న వంగా శిరీష



కొల్లిపర 1లో ఎంపీటీసీగా నామినేషన్ దాఖలు చేస్తున్న ఆరిమండ శివరామకృష్ణారెడ్డి



నందివెలుగు-1 వైఎస్సార్ సీపీ ఎంపీటీసీ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న నల్లూరి వీరాంజనేయులు



వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న నవనీతం నాగేశ్వరరావు

తెనాలిటౌన్:ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల పర్వం రెండో రోజు కొనసాగింది. స్థానిక కొత్తపేటలోని మండల పరిషత్ కార్యాలయంలో అభ్యర్థులు గురువారం పెద్ద ఎత్తున నామినేషన్లు దాఖలు చేశారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థులు మొత్తం 17 మంది నామినేషన్లు వేయగా టీడీపీ అభ్యర్థులు 9 మంది స్వతంత్ర అభ్యర్థులు ఇద్దరు నామినేషన్లు వేశారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థులుగా అంగకుదురు-1 ఉరిటి నాగేశ్వరరావు, షేక్ మీరాసా, అంగలకుదురు-2 స్థానానికి కొండముది కిరణ్ చంద్ర, చుండూరు గోపినాథ్, తేలప్రోలు షేక్ బీబీజాన్, కొలకలూరు-1 సురవరపు శ్రీనివాసరెడ్డి, షేక్ అమీర్ బాషా, కొలకలూరు-4 కొలకలూరి రాజయ్య, సంజాగర్లమూడి పాలడుగు సాంబశివరావు, కఠెవరం-1 కరుణ రాజ్యలక్ష్మి, హారిక, హాఫ్‌పేట నూనె మాధవి, నీలం విజయలక్ష్మి, నందివెలుగు-1 నల్లూరి వీరాంజనేయులు, నవనీతం నాగేశ్వరరావు, నందివెలుగు-2, వట్టిప్రోలు జోజిరాణి, బెజ్జం అరుణకుమారిలు నామినేషలు దాఖలు చేశారు. టీడీపీ అభ్యర్థులుగా తేలప్రోలు సయ్యద్ రజియా బేగం, కోపల్లె కట్టా సాంబశివరావు, హాఫ్‌పేట దర్శిరత్నకుమారి, అంగలకుదురు-1 షేక్ సుభానీ, ఉరిటి శ్రీనివాసరావు, అంగలకుదురు-2 మున్నంగి సుబ్బారావు, నలుకుర్తి మహేష్, కొలకలూరు-1 షేక్ అజీజ్, షేక్ ముజీబ్‌లు నామినేషనులు దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థులుగా కంచర్లపాలెం ఎంపీటీసీ స్థానానికి కోపల్లె నిర్మలమ్మ, పెదరావూరు-2 ఈపూరి కమలమ్మలు నామినేషన్లు వేశారు. గురువారం 28 నామినేషన్లు వచ్చాయని, మొదటి రోజు వచ్చిన ఆరు నామినేషన్లతో మొత్తం 34 నామినేషన్లు దాఖలు అయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి డి.దుర్గాభాయ్ మీడియాకు వెల్లడించారు. నేడు చివరి రోజు నామినేషన్లు 5 గంటలోపు వేయాలని అభ్యర్థులకు సూచించారు.

కాగా మధ్యాహ్నం మండల పరిషత్ కార్యాలయానికి జిల్లా ఎన్నికల పరిశీలకులు కె.వీరబ్రహ్మం విచ్చేసి నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం రూరల్ మండలం జగ్గడిగుంటపాలెం గ్రామంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఆయన వెంట ఆర్డీవో కె.శ్రీరమణి, ఎంపీడీవో అత్తోట దీప్తి, పంచాయతీ కార్యదర్శి బి.హేమకుమారి ఉన్నారు.

రెండో రోజు 25 నామినేషన్ల దాఖలు

కొల్లిపర: వైఎస్సార్ సీపీ అభ్యర్థులు నామినేషన్లు వేయటానికి రావటంతో ఒక్క సారిగా మండల పరిషత్ కార్యాలయంలో సందడి నెలకొంది. మండలంలో 16 ఎంపీటీసీ స్థానాలకు 25 నామినేషన్లు దాఖలైనట్లు ఆర్వో క్రిష్టిఅభినవ్ తెలిపారు. వైఎస్సార్ సీపీ నుంచి మున్నంగి- 1 ఎంపీటీసీగా పొన్నూరు నాగలక్ష్మి, మున్నంగి- 2ఎంపీటీసీగా వంగా శిరీష రెండు నామినేషన్‌లు వేయగా , మరో ముగ్గురు మున్నంగి శ్రీనివాసరెడ్డి, వంగా సాంబిరెడ్డి, వంగా తిరుమల రెడ్డి మున్నంగి 2లో నామినేషన్ దాఖలు చేశారు. కొల్లిపర-1 ఎంపీటీసీగా ఆరిమండ శివరామ కృష్ణారెడ్డి (గుడ్‌విల్), జొన్నల శివారెడ్డి, పిడపర్రు దర్శి జక్రయ్య, మొద్దు అంబేడ్కర్ , చక్రాయపాలెం ఎంపీటీసీగా మత్తె గంగాధర్, మత్తె మౌనిక , తూములూరు-1 లో కొల్లూరు మౌనిక, 2లో బడుగు ప్రశాంతి, వల్లభాపురం-1 లో అవుతు లక్ష్మారెడ్డి, 2లో వల్లభాపురం అరుణ, వల్లభాపురం నాగేంద్రం, కొల్లిపర 3లో వైఎస్సార్ సీపీ ఎంపీపీ అభ్యర్థిని పిల్లి కోటేశ్వరమ్మ , పోకూరి యోహాను, పోకూరి రవితేజ తదితరులు ఎన్నికల అధికారి అభినవ్‌కు నామినేషన్ పత్రాలు అందజేశారు. టీడీపీ తరుపున 4 నామినేషన్లు, ఇండిపెండెంట్ 1 నామినేషన్లు వేయగా జనసేన ఒక్క నామినేషన్ కూడా నమోదు కాలేదు. ఈ నామినేషన్ల ప్రక్రియను ఏఆర్వోలు ఎంపీడీవో విజయలక్ష్మి, తహసీల్దార్ సిద్ధార్థ , సీఐ రసూల్, ఎస్ఐ ప్రసాద్, పర్యవేక్షించారు.



కొల్లిపర 1లో ఎంపీటీసీగా నామినేషన్ దాఖలు చేస్తున్న వైఎస్సార్ సీపీ అభ్యర్థి జొన్నల శివారెడ్డి



మున్నంగి 1లో ఎంపీటీసీ గా నామినేషన్ దాఖలు చేస్తున్న పొన్నూరు నాగలక్ష్మి



పిడపర్రు ఎంపీటీసీగా నామినేషన్ దాఖలుచేస్తున్న వైఎస్సార్ సీపీ అభ్యర్థి దర్శి జక్రయ్య



తూములూరు 1 లో ఎంపీటీసీగా నామినేషన్ దాఖలు చేస్తున్న వైఎస్సార్ సీపీ అభ్యర్థిని కొల్లూరు మౌనిక

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

RACPC, తెనాలి బ్రాంచ్, పి.బి.నెం.17, కొత్తపేట, తెనాలి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522201.

(రూల్ 8(1)) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

NPA: EB-SBI-HL-REALITY A/c No.40475419046, EB-INSTA-HOME TOP-UP A/c No.41434326264

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13(12) కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారం సంక్రమించిన అధికారములతో సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొనబడిన బకాయి **తేది.01.08.2026 నాటికి రూ.25,25,393/-** (అక్షరాల ఇరవై ఐదు లక్షల ఇరవై ఐదు వేల మూడు వందల తొంభై మూడు రూపాయలు మాత్రమే) చెల్లించవలసినదిగా ఋణగ్రహీత: శ్రీ కోనూరు మనోహర్, తండ్రి: కోనూరు మల్లికార్జునరావు, PVP హోమ్స్, చినరావురు రైల్వే స్టేషన్ వెనుక, ITI రోడ్, తెనాలి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522201. శ్రీ కోనూరు మనోహర్, తండ్రి: కోనూరు మల్లికార్జున రావు, నెం.45, రిలయబుల్ లైఫ్ స్టైల్ అపార్ట్‌మెంట్, హోసర్ రోడ్, హర్లూర్ గ్రామం, అమృత కాలేజ్ దగ్గర, బెంగళూరు, కర్నాటక-560103 వార్లను కోరుతూ **తేది.01.08.2026** న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది మరియు **తేది.16.08.2026** న అదే డిమాండ్ నోటీసును సాక్షి (తెలుగు దినపత్రిక), కన్నడ ప్రభ (కన్నడ దినపత్రిక) మరియు ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్ దినపత్రిక)లలో ప్రచురించబడినది.

ఋణగ్రహీత సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చట్టం, 2002 నందలి రూల్ 8 ప్రకారం అతడు/ఆమె దిగువ వివరించిన ఆస్తిని తేది **17.10.2026** న స్వాధీనత తీసుకోవడమైనదని ఋణగ్రహీత/హామీదారు & ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ఋణగ్రహీత/హామీదారు మరియు యావన్మంది సాధారణ ప్రజానీకమును ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తితో జరిపే ఏ లావాదేవీలైనా **రూ.25,25,393/-** మరియు **తేది.01.08.2026** నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, చార్జీలు మొ॥నవి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

చట్టం యొక్క సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారము ఋణగ్రహీత తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు

శ్రీ కోనూరు మనోహర్, తండ్రి: మల్లిఖార్జున రావు గారి పేరున ఉన్న రిజిష్టర్డ్ డాక్యుమెంట్ నెం.4323/2021, తేది.30-09-2021 S.R.O. తెనాలి వద్ద రిజిష్టర్డ్ చేయబడినది:

గుంటూరు జిల్లా, తెనాలి రిజిస్ట్రేషన్ జిల్లా, తెనాలి మున్సిపల్ ఏరియా, తెనాలి గ్రామ డి నెం. 46/1 నందు మొత్తం విస్తీర్ణం ఎ. 0-46 సెంట్లు, కొలతల ప్రకారం ఎ. 0-44 ¾ సెంట్లు మరియు డి నెం. 46/2 లోని మొత్తం విస్తీర్ణం ఎ. 0-40 సెంట్లులోని ఎ. 0-12 సెంట్లు, మొత్తం విస్తీర్ణం ఎ. 0-56¾ సెంట్లులోని భూమి. **హద్దులు: తూర్పు:** 30 అ॥ల వెడల్పు గల ఉమ్మడి రోడ్డు, 29-00 అ॥లు, **దక్షిణం:** చిగురుపాటి ఆదిలక్ష్మి గారి ఆస్తి, 75-00 అ॥లు, **పడమర:** కనగాల రామ తులశమ్మ గారి ఆస్తి, 29-00 అ॥లు, **ఉత్తరం:** తాడికొండ ఆంజనేయులు గారి ఆస్తి, 75-00 అ॥లు.

పైన పేర్కొన్న హద్దుల యందు విస్తీర్ణం 241.6 చ॥గ॥లు లేదా 202 చ॥మీ॥లులోని రెసిడెన్షియల్ ఖాళీ స్థలం మాత్రమే.

కొనుగోలుదారు షెడ్యూల్ ఆస్తికి తూర్పు వైపున ఉన్న 30 అ॥ల వెడల్పు గల ఉమ్మడి బజార్ ద్వారా ఉత్తరం దిశగా వెళ్లి, ఆపై 30 అ॥ల వెడల్పు గల ఉమ్మడి బజార్ ద్వారా పడమర దిశగా వెళ్ళడం ద్వారా సర్కార్ డొంక రోడ్డును చేరుకోవాలి.

గమనిక: దీనిపై ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో నిర్మించబోయే అన్ని భవనాలు, నిర్మాణాలు మరియు సదుపాయాలతో సహా. (డాక్యుమెంట్ నెం.4323/2021, తేది.30-09-2021 లో మరింత వివరంగా వివరించబడింది).

తేది : 17.10.2026   సం/- అధీకృత అధికారి
ప్రదేశం : తెనాలి   స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

బాల్య వివాహాల నివారణపై అవగాహన

ఫిరంగిపురం: మండలంలోని మేరికపూడి అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంఎల్‌హెచ్‌పీ లింగరాజ్ యాదవ్ మాట్లాడుతూ.. చిన్న వయస్సులో గర్భధారణ వల్ల తల్లీబిడ్డలకు ఆరోగ్య సమస్యలు వస్తాయని చెప్పారు. ప్రసవ సమయంలో రక్తహీనత ద్వారా కూడా అనారోగ్యం ఏర్పడుతుందన్నారు. చిన్న వయస్సులో వివాహం ద్వారా చదువుకు ఆటంకం ఏర్పడుతుందన్నారు. వీటితో పాటు మానసిక ఒత్తిడి, సామాజిక సమస్యలు వస్తాయని తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు వెంకటరమణ, అనూష, అంగన్‌వాడీలు శాంతిభాయ్, రుతుభాయ్ పాల్గొన్నారు.

నిషేధిత ప్లాస్టిక్‌పై విస్తృత తనిఖీలు

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని పలు వాణిజ్య సంస్థలను గురువారం మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ మల్లిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎంటీఎంసీ కమిషనర్ అలీంబాషా ఆదేశాల మేరకు తాడేపల్లిలోని వివిధ దుకాణాలు, వాణిజ్య సంస్థలను తనిఖీ చేశామని తెలిపారు. నిషేధిత ప్లాస్టిక్‌ను వినియోగించరాదని, పర్యావరణ హిత ప్రత్యామ్నాయాలను వినియోగించాలని వ్యాపారులకు సూచించారు. నిషేధిత ప్లాస్టిక్ విక్రయాలు జరిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బొలెరో వాహనం బోల్తా

తాడికొండ: తుళ్లూరు మండలం రాయపూడి గ్రామ పరిధి ఎమ్మెల్యే క్వార్టర్స్ సమీపంలో గురువారం బొలెరో వాహనం బోల్తా పడింది. స్థానికుల సమాచారం మేరకు.. వేగంగా వస్తున్న వాహనం ఎమ్మెల్యే క్వార్టర్స్ సమీపంలోకి వచ్చిన వెంటనే అదుపుతప్పి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం తీసిన గుంతలోకి పల్టీ కొట్టింది. వాహన డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి



14వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ అభ్యర్థి హరీష్

తెనాలిఅర్బన్:మున్సిపల్ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు అందరూ ఓట్లు వేసి గెలిపించాలని వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ అభ్యర్థులు కోరారు. తెనాలి పట్టణంలోని పలు వార్డుల్లో గురువారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి ఓట్లు అభ్యర్థించారు. 14వ వార్డులో వైఎస్సార్ సీపీ అభ్యర్థి కఠారి వెంకటేశ్వరరావు (హరీష్), 42వ వార్డులో కొమ్ము భిక్షాల్ రాయల్, 7వ వార్డులో నీలి అజయ్, 10వ వార్డులో తాడిబోయిన రాధిక, 22వ వార్డులో పఠాన్ గౌసియా బేగంలు తమ ప్రచారాలను ముమ్మరం చేశారు. పెద్ద సంఖ్యలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



42వ వార్డులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ అభ్యర్థి భిక్షాల్ రాయల్



10వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ అభ్యర్థిని రాధిక



7వ వార్డులో ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్సార్ సీపీ అభ్యర్థి అజయ్



22వ వార్డులో మహిళను ఓటు అడుగుతున్న వైఎస్సార్ సీపీ అభ్యర్థి గౌసియా బేగం

పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్నా.. ఈ ఫోన్ నెంబర్లకు తెలుపగలరు. తగు చర్యలు తీసుకొనబడును.

షేక్ అబ్దుల్లా - సర్క్యులేషన్ ఇన్‌చార్జ్ : 9010614996
తెనాలి - దాసు కొప్పల - 7997958274
యం.మల్లిఖార్జునరావు - JO - 9705977784
టోల్ ఫ్రీ నెం.: 1800 2125 9899

సాక్షి తెలుగు దినపత్రిక

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు. వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు, శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలచినవారు

తెనాలి డివిజన్
90102 23706 (తెనాలి, వేమూరు, రేపల్లె)
99122 25447 (తెనాలి)